ఎంఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్ష ఫీజు స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫీజును మే 2లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 5వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

ఎంఈడీ పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నేటి నుంచి పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీలలో పీహెచ్‌డీ ప్రవేశానికి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలను శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ పరీక్షలను మూడు రోజులపాటు రోజూ మూడు సెషన్లలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షలకు మొత్తం 9,747 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహిస్తున్న పరీక్షకు కేంద్రాలను హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రానికి పరీక్ష ప్రారంభమయ్యే 90 నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని స్పష్టం చేశారు.

బీఫార్మసీ ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీ ఫార్మసీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు. రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 28లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో ఈ నెల 30వరకు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 28 వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో www.osmania.ac.in చూసుకోవచ్చని సూచించారు.

సభను విజయవంతం చేద్దాం

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- రజతోత్సవ సభకు కదలిరావాలంటూ బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ జెండా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు

బొల్లారం, ఏప్రిల్ 24: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యనాయకులకు గురువారం మర్రి రాజశేఖర్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల నాగేష్, నివేదిత, బోర్డు మెంబర్లు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండుయాదవ్, శ్రీనివాస్, నలిని, భాగ్యశ్రీ, శ్యామ్, లోకనాథం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రధాత కేసీఆరే..

కవాడిగూడ: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గడప గడపకూ సంక్షేమాన్ని అందించిన ఘనత కేసీఆర్‌దేనని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అనుక్షణం ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ కవాడిగూడ డివిజన్ సీనియర్ నాయకులు కల్వ గోపి ఆధ్వర్యంలో గురువారం బండమైసమ్మ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వి.శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అటకెక్కించి ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తెలంగాణను సాధించి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన కేసీఆర్ పాలననే మరోసారి కోరుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత సారథ్యంలో రజతోత్సవ సభ ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున వరంగల్ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రేషం మల్లేష్, శిరిగిరిశ్యామ్, విఠల్, కార్తీక్‌యాదవ్, వెంకటేష్, శివ, మధు, అభి, సాయి పాల్గొన్నారు.



వరంగల్ సభకు తరలిరావాలని బండమైసమ్మనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ వీఎస్ఆర్, కార్యకర్తలు

విజయవంతం చేద్దాం

సికింద్రాబాద్: రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని సీతాఫల్మండి కార్పొరేటర్ హేమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని ఉప్పర బస్తీ బీఎన్ఆర్ గార్డెన్ వద్ద బీఆర్ఎస్ జెండా దిమ్మెలకు కలర్స్, వాల్ పెయింటింగ్, గోడలకు రజతోత్సవ సభ పోస్టర్లు అతికించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ 25 ఏళ్ల సంబరాలు జరిపేందుకు వరంగల్ జిల్లా ఏల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభ కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు.తమ డివిజన్ నుంచి వేలాదిగా చలో వరంగల్ కార్యక్రమానికి తరలివెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, నవీన్, రవి, శరణ్, మణి మంజరి, విజయ లక్ష్మి, లక్ష్మి, లలిత, అనిత, అరుణ, భాగ్య, రేవతి, పింకీ, సంగీత, పద్మ, పూలమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి

అడ్డగుట్ట: సభను జయప్రదం చేయాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం మెట్టుగూడలో పోస్టర్ ఆవిష్కరించారు. డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజుసుందర్, డివిజన్ అధ్యక్షుడు ఏఆర్ కృష్ణ, సీనియర్ నాయకులు వంజరి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

పార్టీ నేతలతో కలిసి వాల్ పెయింటింగ్ చేస్తున్న కార్పొరేటర్ హేమ, తదితరులు

చలో వరంగల్ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత, బీఆర్ఎస్ నాయకులు

ఒత్తిడి లేని విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం

బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ ఐఓఎస్ మదన్మోహన్

అడ్డగుట్ట, ఏప్రిల్ 24: ఒత్తిడి లేని విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల లక్ష్యమని మారేడుపల్లి మండల డిప్యూటీ ఐఓఎస్ మదన్మోహన్ అన్నారు. గురువారం చిలకలగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఐఓఎస్ మదన్మోహన్ తో పాటు స్థానిక రాజకీయ పార్టీల నేతలు, సంఘ సేవకులు, వివిధ కాలనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మదన్మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు విద్యా బోధనలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యురాలు శారద మల్లేష్, వివిధ పార్టీల నాయకులు జలంధర్ రెడ్డి, కాంపల్లి శ్రీనివాస్, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్ సువర్ణ, ఉమాదేవి, రేణుక, మల్లేష్, కుమార్, లావణ్య, సుమలత, నాగమణి పాల్గొన్నారు.

అక్రమ గోదాంలను సీజ్ చేసిన అధికారులు

గోదాములను సీజ్ చేస్తున్న అధికారులు

ముషీరాబాద్, ఏప్రిల్ 24 : జీహెచ్ఎంసీ సర్కిల్-15 పరిధిలోని భోలక్‌పూర్ డివిజన్ లో అక్రమ గోదాములను అధికారులు సీజ్ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ సర్కిల్- 15 టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం పోలీస్ బందోబస్తు మధ్య సీజ్ చేశారు. కొన్ని షాపులను సీజ్ చేసిన అధికారులు మరో 13 గోదాములను (షాపులను) సీజ్ చేశారు. గోదాముల యజమానులు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కోర్టు ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని, ఏదైనా ఉంటే కోర్టు పరిధిలో చూసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. బోలక్ పూర్ పద్మశాలి కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద 13 షాపులను, గోదాములను టౌన్ ప్లానింగ్ ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య సీజ్ చేశారు.

పోలీసుల బందోబస్తు..

కవాడిగూడ: భోలక్‌పూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్, సాయిబాబా దేవాలయం వీధిలో జనావాసాల మధ్యన కొనసాగుతున్న షాపులను కోర్టు ఆదేశాలతో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు పోలీసుల బందోబస్తు నడుమ సీజ్ చేశారు. గురువారం డీసీ రామానుజరెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్ సాయిబాబా ఆలయ వీధిలోనున్న ప్లాస్టిక్ స్క్రాబ్ షాపులను సీజ్ చేశారు. దీంతో యజమానులు అధికారుల వాగ్వాదానికి దిగారు. ముషీరాబాద్ సీఐ రాంబాబు, ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కోర్టుకు వెళ్లాలని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్ గోవర్ధన్, ఎస్ఎస్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ప్రారంభమైన టెక్నోస్మానియా

టెక్నోస్మానియాను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ కళాశాలలో ప్రతి ఏటా మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ''టెక్నోస్మానియా - 2కే25'' గురువారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ అనేది వివిధ రంగాలకు అవసరం అని అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలు ఎన్నో టెక్నాలజీ విప్లవాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ప్రతి విద్యార్థి మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందాలని అభిప్రాయపడ్డారు. అందులో ముఖ్యంగా సుస్థిర టెక్నాలజీ పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సూచించారు. టెక్నోస్మానియా కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీను నాయక్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు టెక్నోస్మానియాలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ''అడ్వాన్స్డ్ వేస్ట్ వాటర్ ట్రీట్ మెంట్ ఇన్ కెమికల్ ప్రాసెస్ ఇండస్ట్రీస్'' అనే అంశంపై ప్రొఫెసర్ శిరీష్ హెచ్ సోనావానే కీలకోపన్యాసం వెలువరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రమేష్ కుమార్, టెక్స్ టైల్ టెక్నాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ జె.హయ వదన, ఫుడ్ టెక్నాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ బి.రాజం, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ అభిలాష్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ వి.భాస్కర్, డాక్టర్ అనిత, డాక్టర్ పరశురాం, డాక్టర్ సాదం ఐలయ్య, డాక్టర్ టి.జ్యోతి, డాక్టర్ పి.సునిత, డాక్టర్ ఎ.కవిత, డాక్టర్ బి.పరమేశ్వర్లు, డాక్టర్ అర్జున్, డాక్టర్ రేణు, డాక్టర్ టి. అజిత్, స్టూడెంట్ కోఆర్డినేటర్ లు స్ఫూర్తి, అయినాల వినయ్, కవి చన్య, డి.వైష్ణవి, నంద కిషోర్, వనిత కళాశాల ఆచార్యులు, విద్యార్థులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'మహనీయుల జయంతి' వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ విద్యార్థి ఫోరం ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా 'మహనీయుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఓయూ ఆర్ట్స్‌కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆశాడపు మధు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తి ముందు తరాలకు తెలియజేసి, వారిలో చైతన్యం నింపాలనే ఆశయంతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఫోరం నాయకులు ప్రదీప్, పవన్ యాదవ్, అనస్ ఖాన్, హరి కృష్ణ, నరేష్, ఉదయ్, ప్రవీణ్, మనోజ్, శ్రవణ్, ప్రణీత్, సంజయ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు సృష్టించిన ప్రొఫెసర్ డైసీ

గిన్నిస్ రికార్డు ధ్రువపత్రాన్ని స్వీకరిస్తున్న ప్రొఫెసర్ డైసీ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ డైసీ గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఆమెను ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్‌నాయక్, ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం, అధికారులు అభినందించారు. 2024 డిసెంబర్ ఒకటిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పియానో కీబోర్డ్ పోటీల్లో వేగంగా కీబోర్డు ప్లే చేసి ఆమె ఈ ఘనత సాధించారు. పోటీల్లో 18 దేశాలకు చెందిన 1098 మంది పాల్గొన్నారు. దీనిని పరిశీలించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకులు 1046 మందిని అర్హులుగా గుర్తించారు. ఈనెల 14న నిర్వహించిన కార్యక్రమంలో మ్యూజిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ అగస్టిన్ రికార్డు పత్రాన్ని డైసీకి అందజేశారు.

తెలంగాణ ఉద్యమకారుల వివరాలు సేకరణ

సికింద్రాబాద్, ఏప్రిల్ 24: తెలంగాణ ఉద్యమకారుల వివరాలు నేటి నుంచి సేకరించనున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్కే భూపాల్ గ్రేటర్ కన్వీనర్ జగన్‌యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సికింద్రాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో తొలి, మలి దశల తెలంగాణ ఉద్యమకారుల వివరాల కోసం ఏప్రిల్ 25 (నేడు) శుక్రవారం నుంచి 33 జిల్లాల 654 మండలాల తెలంగాణ ఉద్యమకారుల వివరాలు సేకరణ ప్రారంభం అవుతుందన్నారు. గ్రేటర్ పరిధిలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో సీతాఫల్మండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10:30 గంటలకు జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లూరి అనిల్‌కుమార్ అధ్యక్షతన కొనసాగనున్నదని పేర్కొన్నారు. సీతాఫల్మండి అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10:30 కు ప్రారంభం కానుందని తెలిపారు. ఈ వివరల సేకరణకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ గుండు దయానంద్ హాజరు కానున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు పాల్గొనవలసిందిగా వారు ఈ సందర్భంగా కోరారు.

పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 24: జమ్మూ కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకుల నివాళులర్పిస్తూ రాంనగర్‌లో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని టెర్రరిస్టుల దాడిలో అసూలు బాసిన వారికి నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ రాంనగర్ చౌరస్తా నుంచి ఈ సేవ వరకు సాగింది. కార్యక్రమంలో ముఠా జయసింహ, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం నాయకులు గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

అడ్డగుట్ట: జమ్మూ కశ్మీర్లో టెర్రరిస్టుల చేతిలో మృతిచెదిన వారికి మెట్టుగూడలో కార్పొరేటర్ సునీత ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

ముక్తకంఠంతో ఖండించాలి

కవాడిగూడ: కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించాలని కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచనశ్రీ అన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దాడిలో మృతి చెందిన వారికి అశ్రునివాళులర్పిస్తూ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్పొరేటర్ రచనశ్రీ మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్, రమేశ్‌రాం, దిలీప్ యాదవ్, కృష్ణహరి, మహేందర్‌బాబు, ప్రభాకర్, సురేష్‌ముదిరాజ్, కేశవరాజు, ఆంజనేనాథ్, లక్ష్మీ, అండాలు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల నివాళి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉగ్రవాద దాడిలో అమరులైన వారికి ఏబీవీపీ ఓయూ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఆర్ట్స్‌కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు దృహన్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం వారిపై ప్రతిదాడి చేసి ప్రపంచమంతా సంబురాలు జరుపుకునేలా చర్యలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పృథ్వితేజ, జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు, రాష్ట్ర కార్యసమితి సభ్యులు కమల్ సురేష్, హరిప్రసాద్, మామిడి అక్షిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ పాల్గొన్నారు.

ప్రతీ భారతీయుడు ఖండించాలి

బన్సీలాల్‌పేట్: ప్రతీ భారతీయుడు ఇలాంటి దుశ్చర్యను ఖండించాలని బీజేపీ నాయకులు అన్నారు. పవన్ పటేల్ ఆధ్వర్యంలో బోయిగూడలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పురూరవరెడ్డి, మంత్రి కళావతి, రాజు, శ్రీనివాస్, సురేష్, మహేష్, అమర్నాథ్, హరి

మృతులకు కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న విద్యార్థి నాయకులు

బోయిగూడలో ర్యాలీ నిర్వహించిన బీజేపీ నాయకులు

మృతులకు నివాళిగా కొవ్వొత్తుల ప్రదర్శనలో కార్పొరేటర్

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఇంటలెక్చువల్ డిసేబిలిటీ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

మే 6 నుంచి బీసీఏ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను మే ఆరో తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

గోడౌన్‌లో అగ్ని ప్రమాదం

బొల్లారం, ఏప్రిల్ 24: బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని భవన నిర్మాణానికి సంబంధించిన కట్టెల దుకాణంలో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక నల్ల పోచమ్మ ఆలయం వెనుక కట్టెల దుకాణంలో మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా రెండు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశాయి. కట్టెల దుకాణంలో వెలిగించిన దీపం వల్లే కట్టెలకు మంటలు అంటుకున్నట్లు తెలిపారు. సంబంధిత షాపు యాజమాని మోహన్ మాట్లాడుతు ఈ అగ్ని ప్రమాదం వల్ల దాదాపు రూ.3లక్షల వరకు నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని స్థానికులు కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Sri T.Someswaran Bala Subramanian, S/o. Sri T.S. Someswaran, this public notice is being issued in general are hereby informed that my client had lost one of the Original Registered Sale Deed No. 977/1970, pertaining to Sri P.Mohan Rao, pertaining to All that the Plot bearing No. 3, in Sy.No. 140 & 141, admeasuring 249.60 Sq.Yards, situated at Bakaram, Musheerabad, Hyderabad. Any Person/institution/authority having custody of the above said Original Link Sale Deed, may have produce/give with relevant documents within 15 days hereof, the under signed and my client request not to misuse/transact with the above stated documents from any persons/institution and etc. Hence, this public Notice for lost of above stated documents.

Sd/- S.ARUN SATHYA PRASAD, Advocate
Room No. 6, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Center, Secunderabad-03,
Phone: 040-35738130.